# రెండు పారిజాతాలు



రామారావుగారు ఆ వూళ్ళో ప్లీడరుగా మంచిపేరు సంపాదించారు. సుఖజీవితానికి కావల్సిన అన్ని సౌకర్యాలతో, సద్గుణ సంపన్నురాలైన భార్య 'సీతమ్మ'గారితో పదిహేనేళ్ళుగా హాయిగా జీవితం గడుపసాగారు. కాని- భగవంతుడు ఒక్క విషయంలో మాత్రం వారికి అన్యాయం చేసాడని వారి అపోహ. "పిల్లలు లేనిదే ఈ ఐశ్వర్యాలన్నీ ఎందుకు?..." అనుకుంటూ బాధపడసాగే వారా దంపతులు. వారి మాట టుంచి సీతమ్మగారి అత్తగారైన వెంకాయమ్మగారి పరిస్థితి మరీ అధ్వాన్నం! తనకు మనుమలు లేరన్న కోపాన్నంతటినీ కోడలిమీద చూపుతుండేదా ముసిలావిడ. దానికితోడు పొరుగింటి సూరమ్మగారు చేబదుళ్ళ కొచ్చినప్పుడల్లా- "ఏమే వెంకమ్మ ఒదినా! నువ్వు మనవడిని చంక నేసుకుని పెత్తనాలకు వెళ్ళే రోజులు వెనకపడి పోయినయ్! ఇంక కోడలు పిల్లసలు కొడుకుని కనదేమో!" అని సానుభూతి చూపుతుంటుండేది. దానితో ముసిలావిడ ప్రాణం చివుక్కు మంటుండేది— "నాకీ జన్మలో మనమలు కల్గరు ఒక్కగా నొక్క కొడుకు! వాడిక్కూడా సంతానం లేకపోతే... అంతా నా దురదృష్టం! మనవలతో ముచ్చట్లాడే అదృష్టం నాకు లేపోతే వాళ్ళని ప్రయోజన మేమిటి? క్కింటి రావంజమ్మగారు, తనకంటె రెండేళ్ళు చిన్న, అప్పుడే గంపెడు మనవలతో..." అంటూ కళ్ళు తుడుచుకొనే దావిడ. అది చూసిన సీతమ్మగారు ఇంకా కృశించిపోతుండేది. వెంకాయమ్మగారు ఇక ఉండబట్టలేక సంతాన ప్రాప్తికై కోడలిచేత ఎన్నో నోములూ వ్రతాలూ చేయించి, జ్ఞప్తికి వచ్చిన దైవాని కల్లా మొక్కించి, కన్పడిన సాధువుకల్లా ముడుపు చెల్లించి, మనవలకోసం కాసుకూర్చునేది.

ఏ నోము ఫలమో, లేక ఏ దేముడు చలవో, అఖర్కి సీతమ్మగారికి నెల తప్పినది. భర్త రామారావుగారి ఆనందాన్కి అవధుల్లేవు. కోడలి ట్ల వెంకాయమ్మగారి ఆదరణకూ, అభిమానాన్కి హద్దుల్లేవు. అతి సుకుమారంగా, అపురూపంగా తొమ్మిది నెలలూ నిండ నిచ్చింది. ఓ సుముహూర్తాన ముసిలావిడ మక్కువ తీర్చేట్టు- సీతమ్మగార్కి పుత్రోదయ మయ్యింది. వెంకాయమ్మగార్కి ఏనుగంత బలమొచ్చింది. అదేం చిత్రమో- అన్నేళ్ళూ పిల్లలకు కరువాసిన ఆ దంపతులకు మళ్ళీ సంవత్సరం తిరక్కుండా ఓ కుమార్తె జన్మించే సరికి వారి సంతోషం మితిమీరి పోయింది. ముసలమ్మగారి బోసినోటి ఆనందాన్కి పట్టపగ్గాల్లేకుండా పోయినయ్! ఇప్పట్నుంచే కుడిచంకను మనవడ్నీ, ఎడమ చంకన మనవరాల్నీ వేసుకుని పొరుగింటి సూరమ్మగార్ని 'హేం!... ఇప్పుడు చూడు!!' అని హేళని చేస్తున్నట్టు కలల కనసాగింది వెంకాయమ్మగారు.

* * *

రచన

## శ్రీమతి తురగ సీత

సురేష్, గిరిజ లంటే 'బొమ్మ' కంత మక్కువో, దానికి రెండింతలు ఎక్కువ ఇదిగా ఉండేది సురేష్ గిరిజలకు బొమ్మంటే. బొమ్మ లేనిదే అరనిముషం గడవదు. బొమ్మగారు కూడా ఇరవైనాల్గు గంటలూ 'అమ్మడూ! అమ్మడూ!!...' అంటూనో, లేక 'సూరీ, సూరీ...?' అంటూనో కాలక్షేపం చేస్తూండేది.

"అమ్మ! ఇక నా కొకటె కోర్కె కోడలు పిల్లా! నా రెండు రత్నాల పెళ్ళి కళ్ళారా చూసి... హరీ మంటాను!!... అదికూడా తొందరగా చెయ్యించేయ్!! ఏమే అమ్మడూ!... నీ పెళ్లికి ... మరి నాచేత బూరి ముక్కెప్పుడు కొరికిస్తావ్?...మా బాబు!... మా సూరి, రాజకుమార్తెను పెళ్లాడ్తాడు!...

'ఫో బామ్మా!' అంటూ సిగ్గుపడిపోయేది ఆ ఎనిమిదేళ్ల గిరిజ.

"బొమ్మా! మరేమే, రాజకుమార్తెని పెళ్లాడె ముందర రాచ్చసుణ్ణి కూడా చంపేస్తానే!!..." ఆ ముందరిరోజు తనకు బొమ్మ చెప్పిన 'కథ'ను గుర్తు చేసుకుంటూ హుషారుగా అని, బొమ్మ బోసినోటిని మరింత పెద్దది చేయించేవాడు సురేష్.

* * *

బి.ఎల్ చదువుచున్న సురేష్ దసరా సెలవులకు వాల్తేరు నుంచి ఇంటికివచ్చి, పెళ్లి ప్రస్తి కోస్తున్న 'బొమ్మ'ను అకస్మాత్తుగా కావలించుకున్నాడు.

"అయ్యో అయ్యో!... మడిబట్ట... మడిగా నేను..." అంటూ హడలిపోయిన 'బొమ్మ' సురేష్‌ను చూసి ఒక్కసారి నోరు ఒదిలిసేసింది.

"ఓహో బొమ్మా!... మర్చిపోయానే నీ మడి సంగతి!... మరే..."

"దానికేంలేరా సూరీ! ... మాళ్ళి మారుస్తాగాని ముసలిదాన్నిగదా!... అలా ఆవేశం చేస్తే గుండాగి వచ్చిపోనూ?...,' అంటూ నిండుగా నవ్వుకుని, బోడిగుండుమీదనుంచి కొంగు ముసుగు కప్పుకునేది. సురేష్ గనుక బతికి పోయాడు, వేరొక రైతేనా!... బొమ్మగారు మడిగా ఉన్నప్పుడు ముట్టుకున్నందుకు, ఆవిడగారి బోసినోటి శాపాన్కి భస్మీ టలమై ఉండి పోయేవారే!!...

రామారావుగారు, సీతమ్మగారు. పదిహేడేళ్ళ నిండు జవ్వని గిరిజ, సురేష్ అంతా కలసి ముచ్చట్లాడుకుంటూ భోజనాలు కానిస్తున్నారు. బొమ్మగారు మనవడికి ప్రత్యేకంగా, దగ్గరుండి మరీ వడ్డిస్తున్నది, అదొకెంపు వడ్డని బ్రతిమాలినా!

బొమ్మగారు ఎందుకో తనలో తానే ఓ సారి నవ్వుకుని, అమ్మడినీ, సురేష్‌నూ ఓ సారి ఆప్యాయంగా నిమిరి, కొడుకువంక చూస్తూ, "ఒరే రామం, నేను బ్రతికి వుండగా సూరిది అమ్మడికి పెళ్ళిళ్ళు చెయ్యవేమిట్రా అవి చూస్తేగాని నా గుక్కెడు ప్రాణాలూ గుటుక్కు మనవురా! ఏమిట్రా అలా ఊరుకుంటావ్?... అవును... ముసిల్దాన్ని!... మరి నా మాట, నా సరదా నీకు చిరాగ్గానే ఉంటుంది!... ఏమే సీతమ్మా! నువ్వైనా చెప్పవే మీ ఆయనికి! చూడు, గిరిజమ్మ కప్పుడె దిహేడేళ్ళి పదైనిమిదొచ్చేసింది... అంత వయసొచ్చేదాకా ఆడపిల్లని... "అంటూ ప్రారంభించిన బొమ్మను గిరిజ అడ్డు తగిలింది., 'ఏమే బొమ్మా! నేనంటె ఎంతో ఇష్టమున్నటుంటావ్, నన్ను అత్తారింటికి పంపించేసి నువ్వు హాయిగా ఉందామనా?... నేనిన్నంచెనే నేళ్ళ..."

గిరిజ మాటల్లో ఇంకా 'సిసనం' పోలేదు. "అయ్యో రామా!...అలాగ నేననుకున్నానా... నా గిరిజమ్మ పెళ్ళికూతురైతే కళ్ళారా చూసి హాయిగా నేనే ఈ లోకం నుంచి పోదామని

తరువాయి 21 వ పేజి

## రెండు పారిజాతాలు

(9 వ పేజీ తరువాయి)

"గాని..." అంటూ ఫోను చేస్తున్న గిరిజను కౌగిలించుకున్నది బామ్మ.

"అయినా వీళ్ళకేం కంగారొచ్చిందే?... ఏదో పరువులంటూ ఒకటి ప్రారంభించారుగా అవేవో పూర్తయ్యాక..."

"అవునండి నాన్నగారూ! ఇంకో రెండేళ్ళలో గిరిజది బియ్యే అయిపోతుంది, నే ఎమ్మెస్సీ పూర్తి చేసేస్తా... అప్పుడాలోచిద్దాం పెళ్ళిళ్ళ మాట!..." అంటూ బామ్మవైపు చూశాడు సురేష్.

"...అన్నాళ్ళూ ఈ ముసల్ది బతికుంటుందా? ఆ పెళ్ళిళ్ళకోసమే నా ప్రాణం అలా నిలబడి వున్నదిగాని... లేకపోతే... అదిగో... మా చెల్లెలు... రెండేళ్ళ క్రితమే కన్ను మూసింది గా... నా కంటే ముందర..." అంటూ కన్నీళ్ళు పెట్టుకున్నారు బామ్మగారు.

"...ఊc... అలాగే ఆలోచిద్దాం లెండి!... మంచి సంబంధం రావద్దా మరి!... ఇదిగో ముందు గిరిజకి పెళ్ళిచేసి, ఆ తర్వాత సురేష్‌కు చూద్దాం..." అంటూ ఆ పూట దాటవేసింది సీతమ్మగారు.

ఫోను చేసి పేరు చదువుకుంటున్న కొడుకు దగ్గరగా చాప మీద కూర్చుని, ప్రత్తితో 'ఒత్తులు' చేస్తూ ప్రారంభించింది. వెంకాయమ్మగారు.

"...ఒరేయ్ అబ్బాయ్!... ఆ రెండో వీధిలో సోమయాజులుగారు... అదే ఇంజనీరుగారు... లేరూ, వాళ్ళ మూడో అబ్బాయి మద్రాసులో డాక్టరీ చదువుతున్నాట్ట... మొకటి ఇద్దరికీ పెళ్ళిళ్ళయి పోయాయట... కూతుళ్ళెవరూ లేరు... వేసవి సెలవులకా అబ్బాయొస్తాడుట... వెళ్ళి ఓసారి చూసి మన గిరిజమ్మకి..."

రామారావు కామాటలకు కాస్త చిరాకు పడ్డా, "పోన్లే... ఏదో ముసలావిడనీ సంతృప్తి పరుద్దాం..." అనుకుని "అలాగేలే అమ్మా!..." అని వెంకాయమ్మగార్ని ఆనంద పర్చి, ముహూర్తం అదీ చూసుకుని, గుమాస్తా వెంకట్రావును తీసుకుని ఇంజనీరు గారింటికి బయల్దేరారు.

ఇంజనీరుగారు ఆయన కన్ని మర్యాదలూ జరిపి, అసలు విషయం గ్రహించి, "అబ్బాయి కిష్టమయితే తన కేఅభ్యంతరమూ లేద"నీ, రెండు మూడ్రోజుల్లో అతను మద్రాసు నుంచి రాబోతున్నాడనీ, రాగానే 'గిరిజ' ను చూస్తాడని, అందులోనూ గిరిజ బాగా చదువుకున్న అమ్మాయే గనక అతను ఇష్టపడ్తాడనీ, కట్నం విషయాలన్నీ మాట్లాడుకుని రామారావుకో లైను పంపేర్పాట్లు చేసుకున్నారు. రామారావుగారు కూడా ఓ నిశ్చయానికొచ్చి అమ్మాయి పెళ్ళి జరిపించేద్దామనే అభిప్రాయాన్ని వెళ్ళడించారు. ముసలమ్మగారి ఆనందానికి అంతూ పొంతూ లేదు. మనవరాల్ని నడవనివ్వదు. అప్పుడే పెళ్ళి జరిగిపోతున్నట్టు ప్రవర్తించసాగింది. బామ్మగారు ఆనందం పట్టలేక.

ఇంజనీరు గారబ్బాయి 'ఉమాకాంత్' కు 'గిరిజ' నచ్చడం, వివాహానికి అంగీకరించడం, ఇంజనీరు గారేటువంటి అభ్యంతరమూ చెప్పక పోవడం, ఇచ్చి పుచ్చుకుంటాల విషయంలో ఏ లోపమూ రాక పోవటంతో, ఏవేలకు పెళ్ళి ఖాయం చేసుకున్నారు. వియ్యంకులిద్దరూ.

హడావుడిగా, ఆడంబరంగా గిరిజ పెళ్ళి జరిగి పోయింది. పాన్పు మీద మామగారు అడగమనడం, అల్లుడు ఆశ తీరా కోరుకోవడం సహజం! 'ఏం కోరుకుంటారో మరి కానీయండల్లుడుగారూ!' అని ప్లీడరుగారడిగితే, తన చుట్టు ప్రక్కలి వారి సలహా, సరదా ప్రకారం "అధమం ఓ అంబాసిడర్ కారు!" అన్నాడు అల్లుడు సగర్వంగా. ఒక్కసారి ఉలిక్కి పడ్డారు రామారావుగారు. ఆయనకి ఆలోచించటానికికూడా టైమీయకుండా, "అల్లుడు అందులోనూ ఒక్కగానొక్కడు... కోరడమూ ప్లీడరు మామగారు కాదనడమూనా?... సరే అలాగే కానీయండి!...' పెండ్లికొడుకు వైపు వారే ఎవరో చాలా సరదాగా అన్నట్టు అని రామారావు గారి వెంపు చూశారు. ఇక కాదనటాన్కి వీల్లేక, లోలబాధ దాస్తూనే, పైటికి మాత్రం గంభీరంగా నవ్వుతూ... "అలాగే... మీయిష్టం!' అనిమాత్రం అనగలిగారు రామారావుగారు. అవును! ఆ పరిస్థితిలో ఎవరు మాత్రం ఏం చేయగలరు గనుక, అంతకు తప్ప!!...

'ఎలాగైనా... అల్లుడు మంచిమామగార్నే సంపాయించుకున్నాడు!...' ఈసారి పెళ్ళి కూతురి తరఫు 'శాస్త్రి' ఒకటి చిన్నగా 'కామెంట్' చేసి గట్టిగా తనే నవ్వుకునే సరికి ఆనందం పట్టలేక పోతున్న 'అల్లుడి' తాలూకు వాళ్ళుకూడా దీనిలో శృతి కలిపేరు.

అన్నీ జయప్రదంగా జరిగి పోయినయ్! బామ్మగారు లేని ఉత్సాహం తెచ్చుకుని హడావుడిగా తిరిగేస్తూ' మనవరాల్ని ముద్దులతోనూ, దీవెనలతోనూ ముంచెత్తేయసాగింది. అసలు తన మూలానే 'గిరిజ' కు పెళ్ళి అయిందన్న సంగతి పదేపదే గుర్తు చేస్తూ!

పెండ్లివారు అమ్మాయిని తీసుకుపోతామన్నారు. ముందు 'సరే' నన్నది ముసలావిడ. ఇంతలో ఇంజనీరుగార్కి ఓ గూపు [illegible] ట్రాన్స్‌ఫరైపోవడం, అక్కడికే అమ్మాయిని తీసుకుపోతామనడం విని ముసలమ్మగారి గుండెల్లో రాయి పడింది.

"ప్లీజు!... అమ్మో! నా గిరిజమ్మ... మనల్నొదిలేసి... వెళ్ళిపోతుందా?... నే బతకుండా... గిరిజమ్మని వెళ్ళనీయను..." అని రాగాలు తీసింది బామ్మ.

రామారావు గారీసారి గట్టిగా విసుక్కున్నారు. "అమ్మా! ఇన్నాళ్ళూ అన్నీ నువ్వు చెప్పినట్టే జరిగినయ్. ఇప్పుడు వాళ్ళకి నీ మాటేం లెక్క?... ఇలా అన్నిటికీ అడ్డుపడి నా పరువు తీయకు!" దాంతో ముసలావిడ మాటలకు విలువ లేకపోయింది.

"...అయ్యో!... నా గిరిజమ్మని ఇన్నేళ్ళలోనే పెంచానే!... దాన్ని చూడకుండా ఎలా గుండేను?... పెళ్ళి చెయ్యకపోయినా బాగుండునే... నా ఎదురుగానే ఆడుకునేది అమ్మడూ!..." అంటూ రాగాలాపన మొదలు పెట్టింది 'బామ్మ'.

"...మరి నే చెబితే విన్నావా బామ్మా?... ఊరికే కంగారు పడిపోయావ్ దాని పెళ్ళి చూడ్డానికి!... ఇప్పుడు తెలొచ్చిందా?..." అంటూ సురేష్ దెప్పేసరికి ఇంకా కుమిలి పోయింది ముసలావిడ.

...ఉమాకాంత్ మద్రాసు వెళ్ళిపోయాడు కోడలిని తీసుకుని మరోఊరు వెళ్ళిపోయారు ఇంజనీరు దంపతులు.

...మనవరాలి నిష్క్రమణ మామ్మగార్ని క్రుంగదీసివేసింది. గిరిజ వెళ్ళిన మరుక్షణం నుంచి మంచం పట్టేసింది ముసలమ్మగారు. సురేష్ మళ్ళీ వాల్తేరు వెళ్ళిపోయాడు.

రెండేళ్ళు కావస్తుంది... "పెళ్ళినాడిస్తానన్న 'కారు' అబ్బాయి కిస్తేగాని... 'కోడల్ని' గడప దాటనీయడాన్కి వీల్లేదీసారి!..." ఇంజనీరుగారి భార్య, 'విధవాడబడుచు, మాటలకు, మంకు పట్టుకు సాయం పట్టింది.

"అదికాదే... అక్కడ ముసలావిడకు చివరి రోజులట... రెండు వారాలనుంచీ చాలా 'సీరియస్'గా ఉన్నదట... మనవరాలి గురించి కలవరిస్తోందట... ఇలాంటప్పుడు..." అలా గన్నారేగాని, ఆయనకూడా 'కారు' మీద ఆశపోలేదు. కొడుకు క్రొత్తగా ప్రాక్టీసు పెట్టాడేమో, కారుమీద హడావిడిగా తిరుగు

సంసారం ఒకరోజులో 'హాంగు'గా ఉంటుందని ఆ నాన ఆశ.

"...అయితే ఇది మంచి సమయం! ముసలావిడ రోజులలో ఉన్నది గనుక... ఆవిడ 'గారి' అనే ముందరే మనం కారునో, లేక దానికి తగ్గ సొమ్మునో రాబట్టవచ్చు! ఇదే మంచి అవకాశం!" 'అమ్మాయిని ససేమిరా పంపడాన్కి వీల్లేదు' అంటూ అతితెలివి నుపయోగించి, ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకోమని నూరిపోసిన 'విధవాడబడుచు' సూచనను ఆనందంతో ఆమోదించి, భర్తచేత కూడ అంగీకరింపజేసింది ఇంజనీరు గారి భార్య.

ఇప్పటికి ఎనిమిది ఉత్తరాలకూ, రెండు టెలిగ్రాంలకూ కూడ జవాబియ్యక పోయేసరికి, వియ్యంకుడి మీదనున్న సదభిప్రాయం కాస్త సడలి పోయింది రామారావుగారి దృష్టిలో.

బొమ్మ జబ్బుగా ఉన్నదన్న సంగతి తెలియటంతోనే, అందులోనూ అదృష్టవశాత్తూ పెద్ద పరీక్షలు పూర్తయిపోవడంవల్ల, వెంటనే ఇంటికి వచ్చేశాడు సురేష్.

అత్తమామల నిర్ణయానికి కన్నీరు మున్నీరుగా ఏడ్చింది గిరిజ. అవకాశం దొరికినప్పుడల్లా భర్తతో అనురాగం ఉట్టిపడేటట్లు తనను పుట్టింటికి పంపమని అడిగి అభాసుపాలయ్యింది గిరిజ. "అంత స్తోమతలేని పెద్దమనిషి అనవసరంగా అలాంటి పెద్దకూత లెందుకు కూశాడు పదిమందిలోనూ? ఏ వాచీయో, రేడియో ఇస్తానని చెప్పకోలేకపోయాడూ? కారిస్తానన్నాడు, ఇచ్చి తీరాల్సిందే! ముసలావిడ గుటుక్కుమన్నా 'కోడలు' గడప దాట్టాన్కి వీల్లేదు!!" శాసించింది 'విధవాడబడుచు.' పుట్టింటివారిని అలా హీనపరుస్తుంటే వినలేక పోయింది గిరిజ. ఈ విషయాలన్నింటిని జాగ్రత్తగా తండ్రికి వ్రాసింది గిరిజ.

"అనుకున్నంతా అయ్యింది!... ఇప్పుడెలా? ఒక్కసారిగా పదిహేను వేలైనా కావాలే?... ఎక్కణ్ణుంచి వస్తుంది? అల్లుడుకోర్కె తీరితేగాని కూతురు తనింట అడుగు పెట్టదు!... మరణావస్థలోనున్న తల్లి చివరికోర్కె తీర్చాలంటే అమ్మాయిని తీసుకురావాలి! ఎలా?... సంపాదనంతా పెళ్ళికే ఖర్చయి పోయింది?... ఏం చెయ్యాలో తోచక, ఇటువంటి సమయంలో తనను కాపాడమని దేముడికి మ్రొక్కుకుంటూ తలపట్టుక్కూర్చుండిపోయాడు రామారావుగారు.

"నాయనా సూరీ! ఏదిరా చెల్లెమ్మ? అమ్మ డేది?... గిరిజమ్మ...నా గిరిజ మొచ్చిందా?" బొమ్మ కలవరింతలను వినలేకపోయాడు సురేష్ ముసలమ్మగారి పరిస్థితికి అందరి మనసులూ వికలమై పోయినాయి! ఏడవడానికి పాలుపోక 'తీసుకువస్తా బామ్మా చెల్లెమ్మని!' అంటూ బైటకు వచ్చేశాడు సురేష్. ఆలోచించి తండ్రి పిలుపువిని వచ్చి ఆయనకు ఎదురుగా కూర్చున్నాడు సురేష్.

రెండు మూడు నిముషాల తర్వాత అమ్మ ప్రారంభించింది. "ఏమండీ! మొన్న పరంధామయ్యగారు తీసుకువచ్చిన సంబంధం ”

"అబ్బే! లాభంలేదే! అమ్మాయి నల్లగా, లావుగా మొత్తంమీద వట్టి అనాకారి. మనబ్బాయికిమాత్రం నచ్చదు! పెళ్ళైతే ఓ పది పదిహేను వేలదాకా ఇస్తానన్నారు గాని... నాకేమాత్రం ” అంటూ ప్రక్కనున్న పేపరందుకున్నారు రామారావుగారు.

" పోనీ ఆ సుబ్బరామశాస్త్రి గారి సంబంధం? ” అంటూ ఆగారు సీతమ్మగారు.

" వాళ్ళు ఊఁ అన్నారనుకో కానీ ఏదో అంటోయి అన్నారు రామారావుగారు.

" కానీ ఏముటండీ? అమ్మాయి అందగత్తె పైగా చదువుకున్నది కూడా ! ”

"అవుననుకో వాళ్ళేమాత్రం కట్నమివ్వలేమనికూడా ” అంటూ నసిగారు రామారావుగారు.

ఇంకా అదే ధోరణిలో మాట్లాడుకుంటున్న తల్లిదండ్రుల మాటలు విని ఆలోచనలో పడ్డాడు సురేష్.

అయిదు నిముషాల తర్వాత ఏం నిశ్చయించుకున్నాడో, ఏమో, ఒక్కసారిగా తల్లి వెంపు చూస్తూ, "అమ్మా! ఆ మొదటి సంబంధం నిశ్చయం చేయండి! ప్రస్తుతం మనకు డబ్బు కావాలి! ” అన్నాడు.

ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు రామారావు దంపతులు. "అరే!... ఏమిట్రా నువ్వనేది?..." ప్రశ్నించారు రామారావుగారు.

"అవును! నేనా నల్లటమ్మాయినే చేసుకుంటానండీ! అందరికీ అందం, చదువూ ఉన్న భార్యలే కావాలని పట్టుపట్టి కూర్చుంటే అందవిహీనుల నెవరు చేసుకుంటారు? మరేం పర్వాలేదు, నా కందంతో, నిమిత్తం లేదు అలాగని నేను తొందరపడుతున్నానని మీరు అపోహ పడవద్దు. వెంటనే మీ అంగీకారం తెల్పి, పెళ్ళికి ఏర్పాట్లు చెయ్యించండి. కట్నం మాత్రం పదిహేను వేలు! ” చివరి మాటలు మాత్రం కాస్త బాధగా అంటూ అక్కణ్ణుంచి వెళ్ళిపోయాడు సురేష్.

కొడుకు అభిప్రాయం గ్రహించారో లేదో గాని, ఆనాడే అమ్మాయిని చూసుకుందుకు వస్తున్నామని కబురుమాత్రం చేశారు రామారావు దంపతులు.

సురేష్ పెళ్ళి నిశ్చయమైంది. ముహూర్తం దగ్గర్లోనే నిశ్చయింపబడింది. మంచం పట్టిన ముసలమ్మగారు ఈ మాట వినడంతోనే కాస్త లేచి కూర్చున్నారు. "హమ్మయ్య! నా సూరి పెళ్ళికూడా నేనుచూచి మరీపోతాను!... నాయనా సూరీ!!... చెల్లెమ్మేదిరా? గిరిజమ్మ రాదు మరి నీ పెళ్ళికి? ” అంటూ ప్రారంభించింది ముసలావిడ.

రేపు పెండ్లనగా ఈనాడు రామారావుగారి యిల్లంతా చుట్టాలు, మిత్రులు, ఆప్తులతో కలకల్లాడి పోతున్నది. వచ్చిన ప్రతివారూ "ఏమ్మా! అమ్మాయి రాలేదూ?... అల్లుడిగారి హడావిడేమీ కన్పడదేం? ” అని అడుగుతుంటే కళ్ళనిండా నీళ్ళొచ్చినయి సీతమ్మగారిక్కి. ఒకవైపు కొడుకు పెళ్ళి, మరోవైపు కూతురు రాని లోటు. ఒక వైపు సంతోషం, మరోకవైపు బాధ, విచారమూ! రెండింటి మధ్య నిలువలేకపోయారు రామారావు దంపతులు. సురేష్ మాత్రం గంభీరంగా హుందాగా కదులుతున్నాడు! అవును! పెళ్ళి కొడుకు గదా మరి! ఆయన సంతోషం ఆయనది, చెల్లెలు వస్తేనే రాకపోతేనే? అమ్మని ఇంకెల్లగాదీ బ్రతిమాలేరు. రాకపోతే... అతను మాత్రం ఏం చెయ్యగలడు? అతను పెళ్ళిచేసుకోవడం మానేస్తాడా? తనకోసం కాకపోయినా, చావుబతుకుల మధ్య నున్న తన 'బామ్మ' కోర్కెను తీర్చటానికైనా అతను పెళ్ళిచేసుకుంటున్నాడనుకోవచ్చు, అంతకంటే మనం మాత్రం ఏమనుకోగలం?

సురేష్ పెళ్ళి అతివైభవంగా జరిగిపోయింది. పెళ్ళి మూడు రోజులు విందులకూ, వినోదాలకూ ఏలోటూ రానీయకుండా చూసారు రామారావుగారు. సాంప్రదాయానుసారం మర్నాడు జరుగవలసిన శుభకార్యాలన్నీ నిర్విఘ్నంగా జరిగిపోయినయి. ఈ నాలుగు రోజులూ సురేష్ ముభావంగా ఉన్నాడన్న సంగతి గమనించినవారు లేకపోలేదు. బహుశః భార్యఅనాకారి,అందవిహీన అవడంమూలంగా అలా నిర్లిప్తంగా, విచారంగా ఉన్నాడు గామోననుకుని సానుభూతి పరులు సరిపుచ్చుకున్నారు.

గర్భాదానం మర్నాడు కావడం; సురేష్ కనపడటం లేదన్న సంగతి అందర్నీ ఆశ్చర్య పర్చడం, 'అబ్బాయి తన పరువు తీసేసే దేమిటా!' అని తల పట్టుకుని రామా

(తరువాయి 24 వ పేజీ)

# కీ. శే. గోపీచంద్

(11 వ పేజీ తరువాయి)

ధర్మానుపత్రులలో జరిగే అధర్మాలను, తండ్రీ కొడుకుల సంబంధాలను, దారిద్ర్యంతో విరిగిన మనసులను కథలకు యితివృత్తాలుగా స్వీకరించటమే గాక, మాతృప్రేమ, పితృప్రేమలను గురించి కూడా చక్కని కథలు వ్రాశారు వారు. 'అమ్మ', 'తండ్రి' వంటివి యీ కోవకు చెందినవే. 'అమ్మ' కథ ఎంత చిన్నదైనా అందులోని సహజత్వం చదువరులకు ఆశ్చర్యాన్ని కలిగించుయేగాక ఆ తండ్రి పడే అవస్థకు ఎనలేని సానుభూతిని కలిగింపచేస్తుంది. అలాగే 'తండ్రి' కథలో చేయని నేరానికి పిల్లని కొడతాడు తండ్రి 'నాన్న' అంటే విపరీతమైన భయం కలిగి, తీవ్ర జ్వరంలోకూడా "కొట్టొద్దు, కొట్టొద్దు" అని పలవరిస్తుంది పిల్ల. అతని అనాలోచిత కార్యానికి భార్య అతన్ని క్షమించలేకపోయిందని కథను పూర్తిచేస్తారు రచయిత. తల్లి మమకారాన్ని, తండ్రి ఆవేదనను, కూతురు భయోద్వేగాన్ని కండ్లకు కట్టినట్లు చిత్రించారీ చిన్న కథలో.

ఇక, వారి రాజకీయసంబంధమైన కథల్ని చూస్తే అవి కేవలం ఏక ప్రత్యేక తాత్కాలిక ప్రయోజనాన్నాశించి వ్రాసిన వాటిలా గోచరిస్తాయి. ఆ కథలు కొన్నిచోట్ల కేవలం సంభాషణల వలె, కొన్నిచోట్ల వాక్చిత్రాలవలె కొన్నిచోట్ల ఉపన్యాస ధోరణిలో కన్పించటమే కాక, కథకు వుండవలసినవని వారు చెప్పిన ఏ లక్షణాలు లేకుండా వున్నవేమో నని పిస్తాయి. అయినా, అవి కొన్ని ప్రత్యేక పరిస్థితులలో, ప్రత్యేక సిద్ధాంతాలను, పద్ధతులను, విమర్శిస్తూ వ్రాసిన కథలు కావటంతో వాటి ప్రభావం పాఠకులమీద ప్రసరించింది. ఆనాటి యువ సమూహంలో కొంత ఉత్తేజాన్ని కలిగించాయవి. హిందూ మహమ్మదీయ మత కలహాలను నిరసిస్తూ వ్రాసిన 'రెండు జీవాలు - నిండు హృదయాలు', ఆంగ్ల సామ్రాజ్యాన్ని అంతరింపజేయటానికి 'ఐక్యతే' ప్రధానమని ప్రబోధిస్తూ వ్రాసిన 'గోడమీద మూడోవాడు', కార్మిక సౌఖ్యాన్ని కాంక్షిస్తూ వ్రాసిన 'బీదవాళ్ళంతా ఒకటి', ఇంకా 'దేశం ఏమయ్యేట్టు?', 'ఇలాజరిగేను' వంటికథలు గోపీచంద్‌కు రాజకీయాల్లోవున్న బహుముఖ ప్రజ్ఞను సిద్ధాంత పరిజ్ఞానాన్ని తెలియజేసినై.

సాంఘిక రాజకీయ కథానికలే కాక గోపీచంద్ రచించిన కథలు యింకా అనేకం వున్నై. వ్యంగ్య రచనలోకూడా తానేమీ తీసిపోనని ఋజువు చేసుకోటానికి 'బోల్తా కొట్టిన రిక్షాబండి' వంటి కథలు వ్రాశారు. అందులో వారంటారు - "ఆ రిక్షా భారతదేశం రిక్షావాడు భారతదేశంలోవున్నమూర్తీభవించిన దారిద్ర్యం ఆ వ్యాపారస్తుడు కేంద్రీకరించిన రొఖ్ఖం."

ఇకపోతే, ప్రస్తుతం మన కథారచనలో ప్రముఖస్థానాన్నాక్రమించిన ప్రేమ ప్రభావం వీరి కథల్లోను వుంది. కొన్నింట్లో, "పునస్సమాగం" అనేకథలో భార్యపతితయై భర్తను వదిలి లేచిపోయి మళ్లీ కొన్నాళ్లకు తిరిగి వస్తుంది. భర్తకూడా ఆమె రాకకు కరిగిపోతాడు. అలాగే ప్రేమ వివాహం చేసుకుని వూహాలోకాల్లో విహరించే యువతీ యువకులు నిజజీవితంలో ఎలాంటి సమస్యల్ని ఎదుర్కోవాలో, అప్పుడు వారెంత ఆశాభంగం పొందుతారో 'ఆత్మగతం' కథలో చూపెట్టారు. 'గీతాపారాయణం' కథలో ఒక పెద్దమనిషి మానవ సహజమైన తుచ్ఛ వాంఛలకులొంగి యువకుల జీవితాల నెలా నాశనం చేసేది చెప్పారు.

ఇలా వారి కథల్లో అనేకరకాలైన పాత్రలు అనేక రకాలైన సంఘటనలు, అడుగడుగునా ద్యోతకమవుతూవుంటాయి.

"కథ సాహిత్యంలో ఏ ప్రక్రియచేయలేని సేవ చేసింది. అది అపారం. కథేకనుక లేనిపక్షంలో సంఘంలో జరిగే అనేక సంఘటనలకు, మానవ మనస్తత్వంలోని కొన్ని ఘట్టాలకు, జీవితంలోని కొన్ని విరుపులకూ సాహిత్యంలో చోటు వుండేదికాదు. వాటిని చూపించటానికి మార్గమే దొరికేది కాదు. ఇవన్నీ పుట్టినవి పుట్టినట్లే యింకిపోవలసి వచ్చేది. సాహిత్యాన్ని ఆ అపాయంనుంచి రక్షించింది చిన్న కథ" ఇవి వారి మాటలే!

అలాంటి చిన్న కథలో ప్రజా జీవితానికి సన్నిహితమైన యితివృత్తాలను, చక్కని భాషను, యింపైన శైలిని, సునిశిత హాస్యాన్ని రంగరించి రచనలు సాగించి, ఆధునికాంధ్ర కథా రచయితలలోనే ప్రత్యేక అగ్రస్థానాన్ని సంపాదించుకున్న గోపీచంద్ ధన్యజీవి!

---

22 వ పేజీ తరువాయి

రావుగారు బాధపడటం మామూలుగా జరిగిపోయినయి.

"అరెః... అతని యిష్ట ప్రకారమే జరిగిందమ్మా పెళ్ళి!... అమ్మాయిని చూచుకున్నాడు సరేనన్నాడు" ఒకవేళ 'భార్య' అనాకారితనం కారణంగా సురేష్ కోపగించి ఎక్కడికైనా వెళ్ళిపోయాడేమో!! ననుకున్న వాళ్ళంతా అలా సమర్థించుకున్నారు.

సురేష్‌ను గురించిన ఆలోచనలతో రోజు స్నర గడిచింది. అది విన్న ముసలమ్మగారు మంచంమీద చివరిదశలో ఉన్నట్లుగా, ములుగ నారంభించారు. ఆ రాత్రంతా 'గిరిజమ్మా, సూరీ!' అని కలవరిస్తూనే, అందర్నీ భయపెట్టసాగింది ముసలావిడ.

తెలతెలవారుతుంది. అప్పటిదాకా మౌనవేదన పడ్తున్న తల్లి పక్కనే కూర్చున్న రామారావుగారు అప్పుడే కునుకు తీయ నారంభించారు. సీతమ్మగారుకూడా అక్కడే ఉండి అత్తగారిని కనిపెట్టుక్కూర్చున్నారు.

బైట కలుపులు కొట్టిన చప్పుడు విని ఉలిక్కిపడి లేచివెళ్ళి గడియతీసారు రామారావుగారు కళ్ళు నులుముకుంటూ,

ఎదురుగా గిరిజ, సామాను లోపలికి తెస్తున్న సురేష్ కన్పడేసరికి నిశ్చేష్టులైపోయారు రామారావుగారు.

గిరిజను తీసుకుని సురేష్ గబగబా బామ్మ మంచం దగ్గరకు పరుగెత్తాడు. బామ్మ పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నదని గ్రహించటానికి అతని కెంతోసేపు పట్టలేదు.

"బామ్మా! గిరిజ వచ్చింది చూడూ!" అంటూ గిరిజను బామ్మకు దగ్గరగా కూర్చోబెట్టాడు సురేష్.

"బామ్మా! నే వచ్చానే!!" అంటూ బావురుమన్నది గిరిజ.

బామ్మ ఒక్కసారిగా, అతికష్టంమీద గిరిజ వైపుచూసి, గిరిజ చేతిని ఒకసారి ఆప్యాయంగా నిమిరి, సురేష్ వైపొకసారి చూసి దీర్ఘంగా నిట్టూర్చింది. కళ్ళు వాటంతటవే మూసుకున్నాయి.

అంతరూ కెవ్వుమన్నారు. యథావిధిని తల్లి అంత్యక్రియలు జరిపించారు రామారావుగారు.

"మీఅత్తగారు ఆఖర్కి నిన్నెట్లా ఉంచారే! అన్నయ్యొచ్చి ఏం చెప్పాడు?" ఉండబట్టలేక కూతుర్ని అడిగింది సీతమ్మగారు.

"లన కట్నం డబ్బుట! నాతో మాత్రం చెప్పాడు. ధనదాహంలో బాంధవ్యాలనే మర్చిపోయే ఆ కక్కుర్తి మనుషులకు రెండు వేలూ చెల్లించి, నన్ను బయల్దేరదీశాడు అన్నయ్య! ఆఖర్కి అన్నయ్య వెళ్ళి చూడనే లేదు గాని, బామ్మమరణం!" అంటూ కన్నీరు కార్చింది గిరిజ.

"ఉహ్! నేనంటే ప్రాణమిచ్చే 'బామ్మ' ఆఖరి కోరిక తీర్చగలిగాను! నాకదేచాలు!" బరువుగా నిట్టూర్చాడు సురేష్.